మానసిక ఆరోగ్యంపై అవగాహన అవసరం


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న గాంధీ వైద్యులు

గాంధీఆస్పత్రి : మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లతో ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిడికి గురవుతున్న నేటి సమాజంలో మానసిక ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వైద్యనిపుణులు సూచించారు. వరల్డ్ మెంటల్ హెల్త్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ గాంధీఆస్పత్రి సైకియాట్రి విభాగ హెచ్ఓడీ డాక్టర్ అనుపమ నేతృత్వంలో గురువారం పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

రాంగోపాల్‌పేట్: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా ఓల్డ్ గాస్మండి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిటీలైట్ హోటల్ ప్రాంతంలో చిన్నారులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులు తదితర వస్తువులు అందించారు.చక్రం ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి డాక్టర్ కోట నీలిమా హాజరై విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్, నాయకులు ఎస్ఆర్ శివకుమార్, పెరుమాళ్ల చందు, ఆవుల శ్రీనివాస్, నాగరాజు, విన్ను తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో చండీహోమం



రసూల్‌పురా: దేవీ శరన్నవారాత్రి మహోత్సవాల్లో భాగంగా దుర్గాష్టమిని పురస్కరించుకొని కంటోన్మెంట్‌లో ప్రసిద్ధి చెందిన లాల్ బజార్ మహంకాళి ఆలయంలో ప్రముఖ వేద పండితులు తిరుదేవరపల్లి సీతారామ శాస్త్రి ఆధ్వర్యంలో చండీ హోమం గురువారం నిర్వహించారు. ఆలయ ఈవో సత్య చంద్రా రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు మురళి ముదిరాజ్ నేతృత్వంలో జరిగిన హోమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మధు రాజేంద్ర సింగ్, గజేందర్, శివకుమార్ పాల్గొన్నారు.

చాత్తాద శ్రీవైష్ణవ కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం హామీ


సీఎం రేవంత్‌రెడ్డిని సన్మానిస్తున్న వేణుమాధవ్

చిలకలగూడ: చాత్తాద శ్రీవైష్ణవ కార్పొరేషన్ ఏర్పాటుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని చాత్తాద శ్రీవైష్ణవ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు,ఆకాంక్ష క్యాటరర్స్ అధినేత అశ్వాపురం వేణుమాదవ్ తెలిపారు. సికింద్రాబాద్ బ్రాహ్మణబస్తీకి చెందిన వేణుమాదవ్ గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, బీసీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ కార్డులు మంజూరు చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని యూనివర్సిటీల ఉద్యోగులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని అధ్యాపకులు, బోధనేతర ఉద్యోగులు మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ ఆల్ వర్సిటీ అసోసియేషన్, నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలసి వర్సిటీల సిబ్బంది, వారి కుటుంబాలకు ఉచిత వైద్యం కల్పించేందుకు కార్డులను ఇవ్వాలని కోరినట్లు అసోసియేషన్ అధ్యక్షులు ప్రొ.మల్లేశం తెలిపారు. కార్యక్రమంలో ప్రొ.మంగు, ప్రొ.చలమల వెంకటేశ్వర్లు, ప్రొ.సరస్వతమ్మ, ఎన్‌జీవోస్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, నాగరాజు రావు, అశోక్‌కుమార్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్‌లోని సీఎఫ్ఆర్డీ (రౌండ్ బిల్డింగ్)లో ఏర్పాటు చేసిన రమాబాయి డిజిటల్ కాన్ఫరెన్స్ హాల్‌ను రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ గురువారం ప్రారంభించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా డాక్టర్.వీఆర్‌కే ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్‌పర్సన్ టి.శాదన, షాదన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఛైర్మన్ మహ్మద్ షా ఆలం రసూల్ ఖాన్, మరికొందరు పూర్వవిద్యార్థులు అందచేసిన రూ.90 లక్షల నిధులతో ఆధునిక డిజిటల్ కాన్ఫరెన్స్ హాల్‌ను నిర్మించిన్నట్లు అధికారులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

అడ్డగుట్ట: పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం. తుకారాంగేట్‌లోని ఇంద్రలక్ష్మి నగర్ ప్రాంతాని చెందిన బాలకృష్ణ(37) వృత్తి రీత్యా కార్పెంటర్. గత నెల 28న సాయంత్రం పనికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన బాలకృష్ణ ఇంటికి తిరిగిరాలేదు. ఇది వరకు కూడా పనికి వెళ్లిన బాలకృష్ణ నాలుగు రోజుల తరువాత తిరిగొచ్చేవాడని కాని, ఇప్పుడు రోజులు గడుస్తున్నా అతను రాకపోవడంతో భార్య పావని బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది.


సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్‌లోని బంగారుమైసమ్మ ఆలయాన్ని సందర్శించిన సీపీ ఆనంద్


అడ్డగుట్టలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


బేగంపేట ప్రకాష్‌నగర్‌లోని శ్రీభూలక్ష్మీ అమ్మవారి ఆలయంలో చండీహోమం..


సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానంలో.. ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఆర్‌బీ నరేష్ తదితరులు


గాంధీ ఫార్మసీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సూపరింటెండెంట్ రాజకుమారి, ఫార్మసీ ఇంచార్జీ సుధాకర్ తదితరులు

వాడవాడలా దేవీ నవరాత్రుల సంబురం


దుర్గాదేవి అలంకారంలో శ్రీభూలక్ష్మీ అమ్మవారు..


సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో..

దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు తుది ఘట్టానికి చేరుకుంటున్నాయి. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు అమ్మవారి ఆలయాలతో పాటు ప్రత్యేక మండపాల్లో కొలువుదీరిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని భవానీ సేవలో పునీతులవుతున్నారు. రోజుకొక అలంకారంలో అమ్మవారు భక్తులను దర్శనమిస్తున్నారు. గురువారం అమ్మవారు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానం ప్రాంగణంలోని దుర్గాదేవి రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ దర్శించుకున్నారు. అలాగే ఆలయంలో జరిగిన మంగళగౌరీ పూజలో కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి హాజరయ్యారు.

సనత్‌నగర్


శ్రీదుర్గాదేవి అలంకారంలో శ్రీకట్టమైసమ్మ అమ్మవారు...


అమ్మవారి పూజలో వెల్లాల రామ్మోహన్..


గాంధీ మెడికల్ హెల్త్ విభాగ ఆధ్వర్యంలో దసరా వేడుకలు..


కిందిబస్తీ అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం


చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు


అమ్మవారి మండపంలో బాలాంజనేయస్వామి ఆలయచైర్మన్ నాగులూరి సాయిబాబా తదితరులు


మేడిబావి కనకదుర్గ ఆలయంలో అన్నదానం

భక్తి శ్రద్ధలతో దేవీ నవరాత్రి మహోత్సవాలు


ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన ఎంపీ అనిల్‌కుమార్

అమీర్‌పేట: దేవీ నవరాత్రి మహోత్సవ వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. పూజలు నిర్వహించేందుకు వచ్చే భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి.బల్కంపేట ఎల్లమ్మ, అమీర్‌పేట హనుమాన్,కనకదుర్గ దేవాలయాల్లో అమ్మవారు దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ బల్కంపేట ఎల్లమ్మను దర్శించుకున్నారు. ఎస్ఆర్‌టీ గురుమూర్తినగర్ వినాయక దేవాలయంలో మహాచండీ యాగ పూజలు జరిగాయి.

సెల్‌ఫోన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్టు

రాంగోపాల్‌పేట్: ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ మొబైల్ ఫోన్లు స్నాచింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మార్కెట్ పోలీసులు కలిసి అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర తెలిపిన మేరకు.. బహదూర్‌పల్లికి చెందిన ఓంకార్ యాదవ్ (18), సూరారానికి చెందిన సంజయ్ గౌడ్ (19)తో పాటు బహదూర్‌పల్లికి చెందిన మరో బాల నేరస్తుడు అందరూ స్నేహితులు. చెడు వ్యసనాలకు అలవాటు పడిన ముగ్గురు నిందితులు సులభంగా డబ్బు సంపాదించేందుకు సెల్‌ఫోన్ స్నాచింగ్‌లకు పాల్పడేందుకు పథకం పన్నారు. సంజయ్‌గౌడ్ తన యాక్టివా ద్విచక్ర వాహనం నడుపుతుండగా మధ్యలో బాల నేరస్తుడు కూర్చోగా ఓంకార్ యాదవ్ వెనుక కూర్చుని ఒంటరిగా వెళుతున్న వారిని టార్గెట్ చేసి మొబైల్ ఫోన్లు స్నాచింగ్ చేస్తున్నారు. ఇలా మంహకాళి, మార్కెట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో స్నాచింగ్‌లు చేసి తప్పించుకుని తిరుగుతున్నారు. ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదులు, ఎస్సైలు జ్ఞానదీప్, శ్రీనివాసులు దాసు తదితరులు గురువారం అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం చెప్పారు. నిందితుల నుంచి మూడు మొబైల్ ఫోన్లు, వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసికుని రిమాండ్‌కు తరలించారు.

సందడిగా దాండియా


బేగంపేట కుందన్‌బాగ్ అపార్ట్‌మెంట్‌లో దాండియా ఆడుతున్న మహిళలు

అడ్డగుట్ట: దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ క్యారేజ్ వర్క్‌షాప్ లాలాగూడ బ్రాంచి ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ, దాండియా సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య హాజరయ్యారు. అనంతరం సంఘ్ నాయకులు ఆదం సంతోష్, ఎంజి అరుణ్‌కుమార్, ఆదం చంద్ర శేఖర్‌లో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో నాయకులు సంఘ్ జోనల్ అధ్యక్షుడు ప్రభాకర్ ఆంద్ర్యూ, భరణి భాను, మహేష్, విజయ జగదీశన్, పద్మావతి, చంద్రకళ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ

రసూల్‌పురా: సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న ఎన్‌సీసీ క్యాడెట్ల ప్యారాసైలింగ్ శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్ (ఏవోసీ) లోని ఆర్మీ అడ్వెంచర్ వింగ్ పారాసైలింగ్ నోడ్ సహకారంతో హైదరాబాద్, సికింద్రాబాద్ ఎన్‌సీసీ గ్రూపుల్లోని వివిధ బెటాలియన్లకు చెందిన క్యాడెట్లు ప్యారాసైలింగ్ శిక్షణ పొందారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ సికింద్రాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ సంజయ్ సాయల్ మాట్లాడుతూ క్యాడేట్‌లలో సాహసోపేత స్ఫూర్తిని సామర్థ్యం పెంపొందించేందుకు ప్యారాసైలింగ్ శిక్షణ సహాయపడుతుందని అన్నారు. సికింద్రాబాద్ గ్రూప్‌కు చెందిన 160 మంది క్యాడెట్లు పారాసైలింగ్‌లో శిక్షణ పొందారని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్‌సీసీ విభాగం అధికారులు క్యాడెట్లు పాల్గొన్నారు.

నవరాత్రి పూజలు

బౌద్ధనగర్: దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


దుర్గామాతను దర్శించుకున్న బిజేపీ నాయకుడు గనతే శ్రీనివాస్ దంపతులు


పార్శిగుట్టలో వనమాల శ్రీను కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలు

గజవాహనంపై గోవిందుడు

చిలకలగూడ : సీతాఫల్‌మండి శ్రీనివాసనగర్ శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ 47వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 8వరోజైన గురువారం తిరుప్పావడసేవ, అభిషేకం, హోమం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. పద్మావతి, గోదా సమేత ప్రసన్న వెంకన్నస్వామి ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలతో అలంకరించారు. స్వామివారు గజవాహన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు, ఆధ్యాత్మిక వేత్తలు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ఈఓ రాజేష్ కుమార్, ధర్మకర్తల మండలి ఛైర్మన్ బసవరాజు శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ వేణుగోపాలరావులు కోరారు. ఆలయ కమిటీ ప్రతినిధులు బాల భాస్కర్, లక్ష్మీనారాయణ, ఆత్మరామసూర్య సుబ్రహ్మణ్యం, శివశంకరన్, నారాయణన్, సుజయ్‌ప్రకాశ్, షన్ముకరెడ్డిలతోపాటు భక్తులు, ఆధ్యాత్మికవేత్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


గజవాహన అలంకరణలో గోవిందుడు

ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు


జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

లాలాపేట: పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ వేడులు కేవలం తెలంగాణ ప్రాంతానికి ఎంతో ప్రత్యేకమైనది అని లయన్స్ క్లబ్ 320బి గవర్నర్ లయన్ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బతుకమ్మ వేడులకు నిర్వహించారు. ఈ వేడుకలకు రాజేంద్రప్రసాద్ ముఖ్య తిథిగా హాజరై ప్రత్యేకంగా మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంగు రంగుల బతుకమ్మలతో మహిళలు తరలి వచ్చి ఈ వేడుకల్లో పాల్గొని ఆడిపాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు దీప్ భట్టాచార్య, మధుమిత, బండారి లత, ప్రతిభ తదితరులున్నారు.

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

సికింద్రాబాద్ : సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయ ప్రాంగణంలో మజ్దూర్ యూనియన్, ఐఎన్‌టీయూసీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ వేడుకలు సందడిగా నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్‌షరీఫ్, జోనల్ ప్రెసిడెంట్ కొడారి రాజుల నేతృత్వంలో జరిగిన వేడుకల్లో సికింద్రాబాద్, బేగంపేట డిప్యూటీ కమిషనర్లు సుభాష్‌రావు, సమ్మయ్యలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు విజయ్‌కుమార్‌యాదవ్, మెర్సీ, విజయ, శివకుమార్, ఏవీఎస్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

అమీర్‌పేట: బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం వద్ద బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి.దేవాదయ శాఖ ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున హాజరై సంతోషంగా ఆటా పాటలతో గడిపారు.


మెట్టుగూడలో బతుకమ్మ పూలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు



అమ్మవారికి ప్రత్యేక పూజలు


దుర్గాదేవిగా ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు


దుర్గాదేవిగా రాజరాజేశ్వరీ అమ్మవారు


అమ్మవారిని దర్శించుకున్న స్థానికులు

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు గురువారం దుర్గాదేవిగా దర్శనం ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

దుర్గాదేవిగా రాజరాజేశ్వరీ

మోండా కుమ్మరిగూడలోని రాజరాజేశ్వరీ అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వీరక్షలక్ష్మి, ఎస్ఎస్ కుమారి, ప్రభావతి, సత్సంగ్ సభ్యులు విజయలక్ష్మి, రాజేశ్వరీ, అరుణ తదితరులు ఏర్పాట్లు చేపట్టారు.


కళాసీగూడలో పూజలు చేస్తున్న తలసాని

తలసాని పూజలు

రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని కళాసీగూడలో ఏర్పాటుచేసిన దుర్గామాతను మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు మాజీ కార్పొరేటర్‌లు అత్తెల్లి అరుణగౌడ్, కిరణ్మయి, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కిశోర్‌కుమార్, ఆంజనేయులు, విజయ్ తదితరులు ఉన్నారు.

అడ్డగుట్ట: శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని కొలిచి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. గురువారం మెట్టుగూడ ఆయిల్ డిపో అల్ ఫ్రేండ్స్ అసోసియెషన్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో మహాదుర్గ అలంకారణలో ఉన్న అమ్మవారిని స్థానిక ప్రజలు పూజలు చేసి ఘనంగా చండీహోమం నిర్వహించారు.


అమ్మవారి ముందు చండీహోమం చేస్తున్న స్థానిక ప్రజలు

దుర్గాదేవిగా అమ్మవారు

లాలాపేట: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు తార్నాక డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వైభవంగా నిర్వహిస్తున్నారు. దుర్గా దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఇందులో భాగంగా తార్నాక సండే మార్కెట్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారిని బీజేపీ జిల్లా కార్యదర్శి వీరన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. లాలాపేటలో సుక్క గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని బిజేపి రాష్ట్ర నాయకులు వెంకటేష్‌గౌడ్ తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

తార్నాక చింతల్‌లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద యువ సేనా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు భక్తులకు దుర్గాదేవి అలంకారంలో దర్శనం ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు ఆదం సంతోష్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చింతల్ కిట్టు, శ్యామ్, బాలు, కె. శ్రీనివాస్,జె ఎన్ అనీల్ కుమార్, అమర్ నాద్ గౌడ్ తదితరులున్నారు.


తార్నాక సండే మార్కెట్‌లో అమ్మవారి పూజల్లో పాల్గొన్న నాయకులు వీరన్న


లాలాపేటలో అమ్మవారిని దర్శించుకుంటున్న బీజేపీనేతలు వెంకటేష్‌గౌడ్, గణేష్ ముదిరాజ్


తార్నాక చింతల్‌లో అమ్మవారి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఆదం సంతోష్, చింతల్ కిట్టు